జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 29-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



## సభలో భాగమై సెల్ ఫోన్‌లో నీలమై
### సమావేశంలో సతులతోనే పతులు

5





# మరోసారి మూడు నెలల రేషన్

నల్గొండ, జులై 28 : కేంద్ర ప్రభుత్వం పేద బలహీన వర్గాలు ఇబ్బందులు పడకుండా గతంలో అత్యధిక వర్షాలు, తీవ్ర వేసవి పరిస్థితుల దృష్ట్యా మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేసింది. తాజాగా ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలకు సంబంధించి రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టింది. వేసవికాలంలో ఏప్రిల్, మే, జూన్ నెలకి సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేశారు జూలై నుంచి నెలవారి రేషన్ పంపిణీ ప్రారంభించారు. కరువు పరిస్థితులు నెలకొన్న క్రమంలో మరోసారి మూడు నెలల రేషన్ ఇవ్వడం ద్వారా లబ్ధిదారులకు ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు. బియ్యం పంపిణీ కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పౌరసరఫరాల శాఖ సన్నద్ధమైంది. రేషన్ డీలర్లకు బియ్యం పంపిణీ ప్రారంభించారు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడం వల్ల రేషన్ డీలర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఒకేసారి రేషన్ బియ్యం అందించడం వల్ల పంపిణీ చేయడంలో శ్రమ అధికమవుతుందని వాపోతున్నారు. నిలువ సామర్థ్యం లేని దుకాణాల్లో డీలర్లు బియ్యం కోటాను భద్రపరచడం కష్టంగా మారుతుందని చెబుతున్నారు. దీనికి తోడు తూకంలో తరుగు వస్తుందని, నెట్వర్క్ సమస్యలు ఈ-పాస్ యంత్రాలు సక్రమంగా పనిచేయకపోవడం, ఒక్కో లబ్ధిదారుడు 15 నుంచి 20 ని సమయం సరిపోతుందని డీలర్లు చెబుతున్నారు.

## వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని సాగు ప్రణాళిక రూపొందించుకోవాలి

**-ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటల సాగు చేయాలి**

**-సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 28(ప్రజాజ్యోతి):
ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని...

మిగతా 5లో...






## ప్రభుత్వ మహిళా కళాశాలలో నషా ముక్త యువ కార్యక్రమం

5

# ఎల్నినో ముప్పును అధిగమించాలి

**- జలసిరి' పనులను వేగవంతం చేయాలి**

**- అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- జడ్పీ సీఈఓ ఎన్. శోభారాణి**




**చౌటుప్పల్, జూలై 28 ( ప్రజా జ్యోతి ):**
ఎల్నినో ప్రభావం దృష్ట్యా వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, గ్రామ స్థాయిలో నీటి సంరక్షణకు ‘జలసిరి’ ద్వారా పనులను వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనూర్వహణాధికారి ఎన్. శోభారాణి స్పష్టం చేశారు. మంగళవారం చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి పి. రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమన్వయ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ శోభారాణి మాట్లాడుతూ ..... విబిజీ రామ్ జీ జలసిరి కార్యక్రమంలో భాగంగా బోర్ల రీచార్జ్, ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, ఫామ్ పాండ్ల నిర్మాణాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ, పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. శ్రీలత, తహసీల్దార్ వీరా బాయి, మండల పంచాయతీ అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో, ఈసీ, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామీణ వీఓ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై బీజేపీ నేతల క్షేత్రస్థాయి పరిశీలన



**నల్గొండ జులై 28,(ప్రజా జ్యోతి ):**
నల్లగొండ: బీజేపీ ప్రవాస్ అభియాన్‌లో భాగంగా నల్లగొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని మేళ్లదుప్పలపల్లి, జీ.కే. అన్నారం, వెలుగుపల్లి, అనంతారం, కొత్తపల్లి, చిన్న సూరారం, చందనపల్లి గ్రామాల బూత్‌లను సందర్శించి బీఎల్‌వోలను కలిశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, నిర్వహణ తీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రవాస్ అభియాన్ మండల ఇన్‌చార్జి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాధగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములై తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్‌ఏ-2లు, మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**-నేరాల నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలి**

**-ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీసులకు ఎస్పీ సూచన**

**-సైబర్ నేరాల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




**కట్టంగూర్ జులై 28,(ప్రజా జ్యోతి ):**
నల్గొండ జిల్లా కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది హాజరు, స్టేషన్ నిర్వహణను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించడంతో పాటు తరచూ నాకాబందీలు నిర్వహించాలని సూచించారు. జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సమర్థంగా పనిచేయాలని ఎస్పీ సూచించారు.



# యూనిఫాంల కుట్టింపు వేగవంతం చేసి విద్యార్థులకు అందించాలి

**-జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**




**నల్లగొండ, జూలై 28, (ప్రజా జ్యోతి ):**
జిల్లాలోని కేజీబీవీలు, ప్రభుత్వ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, మహాత్మ జ్యోతిబా ఫూలే రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. క్లాత్ అందిన ప్రాంతాల్లో వెంటనే యూనిఫాంల కుట్టింపు పూర్తి చేసివిద్యార్థులకుపంపిణీ చేయాలనిసూచించారు. ముఖ్యంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, నల్గొండ మండలంలో క్లాత్ పూర్తిస్థాయిలో అందినందున కుట్టింపు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. స్టిచ్చింగ్ పూర్తయిన పాఠశాలల్లో అవసరమైన చోట ఆల్ట్రేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ హాజరు 80 శాతానికి, ఉపాధ్యాయులు, సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ 98 శాతానికి పైగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాస్, ఎంఈఓలు, ఆర్‌సీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



# వినూత్న ఆలోచనలతో గ్రామాల అభివృద్ధి సాధించాలి

**-జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్-గ్రామాభివృద్ధికి స్థిర ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టాలి**

**-గ్రామాల్లో పరిశుభ్రత, జల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**నల్గొండ జులై 28,(ప్రజా జ్యోతి ):**
గ్రామాలకు స్థిరమైన ఆదాయం వచ్చేలా వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వి.బి.జీ రాం-జీ, జలసిరి పనుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జల సంరక్షణ, పరిశుభ్రత, ప్లాస్టిక్ సేకరణ, ఆరుతడి పంటల సాగు, ఫుడ్ ప్రాసెసింగ్ గోదాములు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుతో గ్రామాలకు ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీపీఓ శంకర్ నాయక్, ఎంపీడీవో యాకూబ్ నాయక్, సర్పంచులు,



కార్యదర్శులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## దశ దిన కర్మకు హాజరైన సంతోష్ రెడ్డి



మోతె జూలై 28 ( ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని విభలపురం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు రమేష్ మామ దశ దిన కర్మ లో భాగంగా చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి . కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, గుండ్ల లక్ష్మారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటిబొట్టు.. ఒడిసి పట్టు..

**ఊరూరికి తెలంగాణ జలసిరి**

**ప్రజలకు అవగాహన కల్పించాలి**

**ఇంటింటికి ఇంకుడు గుంతలు.. ఊరూరికి ఊటకుంటలు**

**భూగర్భ జలాలను పెంపొందించాలి**

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ తీగల గిరిధర్ రెడ్డి**




నూతనకల్, జూలై 28 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని ప్రతీ గ్రామంలో విస్తృత స్థాయిలో అమలు చేయాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కోరారు.. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావం, జలసిరి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ప్రజా ఉద్యమంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు.. ప్రతీ వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి, భూమిలోకి ఇంకేటట్టు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. తద్వారా భూగర్భ జలాలను గణనీయంగా పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా విజయవంతం చేయాలని కోరారు. అనంతరం డీఆర్డీఏపీడీ సన్యాసయ్య మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో వీబీజీ–రాంజీ పథకం కింద గ్రామాల్లో ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.. భూగర్భ జలాలను పెంపొందించడంతోపాటు గ్రామీణ కూలీలకు ఉపాధి పని కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.. ప్రతీ గ్రామంలో సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు నిర్వహించి జలసిరి పనులపై ప్రజలకు కచ్చితమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, నీటిని పొదుపుగా వినియోగిస్తూ, వర్షపు నీటి సంరక్షణకు అందరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారిని భారతి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఆయా శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

# రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

**-జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్**



నడిగూడెం, జూలై 28, ప్రజా జ్యోతి: సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు నేస్తం 100 వ ఎపిసోడ్ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతాధికారులతో కలసి వర్చువల్ గా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నడిగూడెం మండల కేంద్రగల రైతు వేదిక నందు మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవార్ హాజరై వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రైతులకు అవసరమైన సేవలో సాంకేతిక సహాయం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి రైతుకు చేరేలా కృషి కృషి చేస్తుందన్నారు. రైతుల అభ్యున్నతికి చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బోర్ల కింద చెరువుల కింద వ్యవసాయం చేసే రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలైన పెసర్లు కందులు సాగు చేయాలని కోరారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగు చేసేటట్లు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంత నిర్మించుకోవాలని తెలిపారు. అదేవిధంగా నడిగూడెం, మఠంపల్లి మండలాలకు ఉత్తమ రైతులుగా ఎంపికైన వాసికర్ల శేషు బాబు, గురువారెడ్డి లను శాలువా మెమొంట్లోలతో జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం మండల కేంద్రంలో గల కూరగాయల పంట సాగు చేస్తున్న దున్నా రవి వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,డీఎఫ్ఓ మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి,తహాసిల్దార్ మంగా,ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఏడిఎ జ్ఞానేశ్వరి, ప్రశాంతి,ఏఓ మల్సూర్, నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ఏఈఓ వెంకటరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఒకే పోలింగ్ కేంద్రం... ఓటరుకు సులభ మార్గం

**- హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి**



హాలియా,జూలై28(ప్రజా జ్యోతి): కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబిత సర్ ముమ్మర సన్నాహక ప్రక్రియలో భాగంగా, మంగళవారం అనుముల మండల తహసీల్దార్ కార్యాలయంలో తాహాసిల్దార్ బి. రామచంద్ర రావు అధ్యక్షతన ప్రధాన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతీ ఓటరు వివరాల సమగ్ర నమోదు అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి బి ఎల్ ఎ లను చైతన్యపరిచి,ఎన్యుమరేషన్ దరఖాస్తులను తప్పులు లేకుండా ఫారం నింపి గడువులోగా బివెల్వోలకు అందజేసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. నిర్దేశిత సమయానికి ఓటర్ల వివరాలను సమర్పించని పక్షంలో ఓటరు గుర్తింపు రద్దయ్యే అవకాశముందని తెలిపారు. అనంతరం హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ బూత్‌లను ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని మండల తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల పేర్లు వేర్వేరు పోలింగ్ బూత్‌లలో ఉండడం వల్ల పోలింగ్ రోజున ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. నివాస ప్రాంతాల ఆధారంగా ఒకే కుటుంబంలోని ఓటర్లందరి పేర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా జాబితాను పునర్వ్యవస్థీకరించాలని కోరారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, పర్యవేక్షకులు,బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధి పాలనా నైపుణ్యాలపై కౌన్సిలర్ లకు శిక్షణ




హాలియా,జూలై28(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని పట్టణాల సమగ్ర వికాసం,సుపరిపాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్,ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని సెంచరీ కన్వెన్షన్ సెంటర్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ లు కో- ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, డైరెక్టర్,డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్,పురపాలక శాఖ జాయింట్ డైరెక్టర్లు డిప్యూటీ డైరెక్టర్లు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కుందూరు వెంకట్ రెడ్డి, కడమంచి ప్రమీల శ్రీను, చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల యేసు రాజు, మహమ్మద్ గౌహర్ జబీన్ మజహార్,చేరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు దేవావత్ ప్రసాద్ నాయక్, ఎడవల్లి మేరీ రంజిత్,కో ఆప్షన్ సభ్యులు కొమ్మనబోయిన జయమ్మ, చెన్ను రాజేశ్వరి, వర్కాల శేఖర్ రెడ్డి, మహమ్మద్ రషీద్ మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ కే సైదులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది

**- కమ్యూనిస్టుల్లో చీలిక వల్ల మనువాద పార్టీ పెట్రేగిపోతుంది**

**- ఎం సి పి ఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఓంకార్**

**మిర్యాలగూడ,జూలై 28, ( ప్రజాజ్యోతి ):** కమ్యూనిస్టుల చీలిక వల్ల మనువాద పార్టీ పెట్రేగి పోతున్నదని, ఐక్యతకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎంసిపిఐ(యు)జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. మంగళవారం స్థానిక స్వాగత్ గ్రాండ్ హోటల్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంసిపిఐ పార్టీల ఏకీకరణ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన తెలిపారు.కమ్యూనిస్టుల చీలిక వల్ల మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక కార్పొరేట్ శక్తులు పెట్రేగి మతోన్మాదానికి, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. సీజెపి నిరుద్యోగ ఉద్యమాన్ని పక్కదారి పట్టించేందుకు కేంద్రం, మోడీ మీడియా కుట్ర చేస్తున్నదన్నారు. రాజ్యాంగాన్ని రక్షించే ఉద్యమంలోవిద్యార్థులు ముందున్నారని వారు అభినందనీయులన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తికి మించి వాగ్దానాలు చేశారని, నేడు అమలు చేయలేక పోతున్నారనిఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గోదగాని రవి అన్నారు. సమావేశంలో పోలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు




ఉపేందర్ రెడ్డి, మోర్తాల చందర్ రావు, చంద్ర శేఖర్, ఎంసీపీఐ(యు)జిల్లా అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ,రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, అరుణ్ కుమార్, ఎన్.రెడ్డి, హంసారెడ్డి, మాదం తిరుపతి, గోనె కుమార్ స్వామి, తాటికొండ రవి, వనం సుధాకర్, సింగతి సాంబయ్య పెద్దారపు రమేష్, భాషిపాక బాబు, కన్నం వెంకన్న, కుంభం సుకన్య, ఎస్కె.నజీర్ వరికుప్పల వెంకన్న పానుగంటి నరసయ్య మంద రవి, పోతుగంటి కాశి, మోహన్ నాయక్ తదితరులున్నారు.

# తుంగతుర్తిలో రూ.2 వేల కోట్ల అభివృద్ధి పనులు

**- ఎమ్మెల్యే సామెల్ పై ఆరోపణలు నిరాధారం- నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నబోయిన వెంకట బిక్షం**

**నాగారం జూలై 28(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తున్న ఘనత ఎమ్మెల్యే మందుల సామేల్‌కే దక్కుతుందని నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన వెంకట బిక్షం అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గంలో భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతుండగా కొందరు కావాలనే రాద్ధాంతాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల తిరుమలగిరిలో జరిగిన ఘటనకు ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.మండల పార్టీ అధ్యక్షుల నియామకాల్లో ఎమ్మెల్యే అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించారని, దీనిపై కూడా కొందరు ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ప్రజా పాలనలో భాగంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు పలు అభివృద్ధి పనులు చేసిన ఘనత ఎమ్మెల్యే మందుల సామేల్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి సర్పంచ్ లు బయ్యం సుజాత వెంకన్న వంగూరి దామోదర్ బుక్క శ్రీనివాస్ వడ్డే వెంకన్న గండమళ్ళ లక్ష్మయ్య మండల నాయకుల ఏలమకంటి సోమయ్య బండగొర్ల జనార్దన్ జంపాల రవి బత్తుల కర్ణాకర్ వంగూరి బిక్షం బిక్కి శ్రీను గద్దల సైదులు వడ్లకొండ వెంకన్న చిత్తలూరి వెంకన్న అనంతుల వెంకటయ్య రాంరెడ్డి మోహన్ రెడ్డి పొదిల ప్రవీణ్ కొలిపాక సాయికుమార్ కందె అంజయ్య హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి):** మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ కళాశాలలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వం, కవిత్వం, వ్యాసరచన, పెయింటింగ్, క్విజ్, మాక్ అసెంబ్లీతో పాటు టగ్ ఆఫ్ వార్, టెన్నికాయిట్, టేబుల్ టెన్నిస్ తదితర పోటీలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, పుస్తకాల పంపిణీ, అన్నదాన కార్యక్రమం, 'మెడికవర్' సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు మాట్లాడుతూ, విద్యతో పాటు సామాజిక బాధ్యత, మానవతా విలువలు కూడా విద్యార్థుల్లో పెంపొందాలని అన్నారు. డాక్టర్ లావు రత్తయ్య దూరదృష్టి, నిస్వార్థ సేవల వల్లే విజ్ఞాన్ విద్యాసంస్థలు ఉన్నత స్థాయికి చేరాయని కొనియాడారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి పుట్టినరోజు కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ సీఈవో బోయపాటి శ్రవణ్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఎఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య, విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**-ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి**

**-39 వ వార్డు కౌన్సిలర్ దంతాల సాయి ప్రియ సందీప్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 28(ప్రజాజ్యోతి):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో జిల్లా కేంద్రంలోని 39 వ వార్డులో మంగళవారం స్థానిక కౌన్సిలర్ దంతాల సాయి ప్రియ సందీప్ ఆధ్వర్యంలో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో నేత్ర వైద్య నిపుణులు జనార్ధన చారి,జూనియర్ డాక్టర్ లిసి,కావ్య వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేపడతామని వైద్య బృందం తెలిపింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ దంతాల సాయి ప్రియ సందీప్ మాట్లాడుతూ కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న స్థానిక ప్రజలకు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలోవెంపటిసురేష్,రఫీ,సత్యనారాయణ,మహేష్,నరేష్,జగదీష్,చిన్న,వేణు,జానీ,అంతటివెంకటేష్,దినేష్,శ్రీను,శివ,శైలేష్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ మెరుపు స్పందన



**హాలియా,జూలై28(సాక్ష్యం) :** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో సాంకేతిక సమస్య కారణంగా నిలిచిపోయిన మంచినీటి సరఫరాను అధికారులు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించారు. పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా కుళాయిల ద్వారా నీటి సరఫరా బంద్ కాగా,వార్డు వాసులు పడుతున్న ఇబ్బందులను స్థానిక కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహర్ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాసమస్యపై తక్షణమే స్పందించిన చైర్మన్,మున్సిపల్ అధికారులను సాంకేతిక సిబ్బందిని రంగంలోకి దించి వెంటనే మరమ్మతు పనులను పూర్తి చేయించారు. నీటి సరఫరా యథావిధిగా ప్రారంభం కావడంతో తమ దాహార్తి తీరిందని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సమయానుకూలంగా స్పందించి సమస్యను వేగంగా పరిష్కరించిన చైర్మన్ చంద్రారెడ్డి సత్వర కార్యదీక్షతను కౌన్సిలర్ కృషిని వార్డు ప్రజలు ముక్తకంఠంతో కొనియాడారు.

# విగ్రహం, బెంచీల ధ్వంసం కేసులో ఐదుగురికి బైండోవర్

**చింతలపాలెం, జూలై 28 (ప్రజా జ్యోతి):** చింత్రియాల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం ఘటనకు సంబంధించి ఐదుగురిని మంగళవారం చింతలపాలెం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21వ తేదీ అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం చేతి వేలిని ధ్వంసం చేయడంతో పాటు మాజీ సర్పంచ్‌కు చెందిన నాలుగు బెంచీలను కూడా ధ్వంసం చేశారు. ఈ ఘటనపై మాజీ సర్పంచ్ తండ్రి మొర్రిమేకల ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఐదుగురు వ్యక్తులను గుర్తించి, వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు వారిని చింతలపాలెం తహసీల్దార్ ఎదుట హాజరుపర్చి బైండోవర్ చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన



**చింతలపాలెం, జూలై 28 (ప్రజా జ్యోతి): .**
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చింతలపాలెం రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ బి. రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ, పంటల వైవిధ్యీకరణ ద్వారా నష్టాలను తగ్గించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి శశాంక్ ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ (కాంటింజెన్సీ) పంటల ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో వరికి బదులుగా కంది, మొక్కజొన్న, ఆయిల్‌పామ్ వంటి పంటలను సాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం కార్యక్రమ ప్రాంగణంలో కంది, మిరప, కూరగాయల విత్తనాల ప్రదర్శనతో పాటు నానో యూరియా, నానో డీఏపీ స్టాళ్లను ఏర్పాటు చేసి వాటి వినియోగం, ప్రయోజనాలు, సాగు విధానాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు భవన్, దుర్గాభవాని, వివిధ గ్రామాల రైతులు, వ్యవసాయ ఇన్‌పుట్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పంపిణీ కార్యక్రమం

**- గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ఆధ్వర్యంలో**
**పర్యావరణ పరిరక్షణకు పిలుపు**



**నాగారం జూలై 28 ప్రజా జ్యోతి:** నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో వనమహోత్సవం లో కార్యక్రమంలో భాగంగా మంగళవారం చెట్ల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సురేష్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనారు.

## వర్షాభావ నివారణ చర్యలపై మండల స్థాయి సమీక్ష



**భూదాన్ పోచంపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆదేశాల మేరకు భూదాన్ పోచంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి బి. సురేష్ అధ్యక్షతన, క్లస్టర్ ప్రత్యేక అధికారి చిలుకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎల్‌నినో నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, అలాగే విబిజిఆర్ఏఎంజి పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. విజయ, తహసీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు

**ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి**



**నాగారం జూలై 28 ప్రజా జ్యోతి:**
ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున వచ్చిన ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని మండల ప్రత్యేక అధికారి అశోక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ లో జలసిరి కార్యక్రమం పై జరిగిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, పొలాలలో పంట కుంటలు, ఊట కుంటాలను నిర్మించాలని తెలిపారు. ఇంకుడు గుంతలు నిర్మించడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. అదే విధంగా పంట కుంటలు వ్యవసాయ భూములలో తవ్వించడం వల్ల వర్షపు నీటిని నిలువ చేసి రైతుకు అవసరమైనప్పుడు ఆ నీటిని వాడుకోవచ్చు అని అన్నారు .ప్రతి గ్రామంలో జలసిరి కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించాలన్నారు. గ్రామంలోని వివో లు ప్రతి ఒక్కరు రెండు పంట కుంటలు తవ్వించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దేవేంద్ర ప్రసాద్, ఎంపీడిఓ అంజిరెడ్డి మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ ఏపిఎం వెంకట్ రెడ్డి ఏపీఓ రవి హౌసింగ్ ఏ ఈ ఈ స్వప్న ఇరిగేషన్ ఏ ఈ ఈ హారిక వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓ లు, వివో లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో వరి సాగు తగ్గించాలి

**-తక్కువ నీటితో అధిక లాభాలు ఇచ్చే పంటల సాగుపై దృష్టి పెట్టాలి**

**-మండల ప్రత్యేకాధికారిణి సులోచనారాణి**




**చివ్వెంల జూలై 28 (ప్రజాజ్యోతి)::**
ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది తగినంత వర్షపాతం నమోదయ్యే అవకాశం తక్కువగా ఉండటంతో రైతులు వరి సాగును తగ్గించి,తక్కువ నీటితో అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని చివెంల మండల ప్రత్యేకాధికారిణి సులోచనారాణి సూచించారు.మంగళవారం చివెంల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రైతులు వరికి బదులుగా ఆరు తడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.అలాగే వి బి జి -- ఆర్ జి పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు,స్థిరమైన వ్యవసాయం,మెరుగైన జీవనోపాధి లక్ష్యాలతో చేపట్టే పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు."ప్రతి ఇంటికి ఇంకుడు గుంత,ప్రతి పొలానికి పంటకుంట,ప్రతి ఊరికి ఊర కుంట" నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు నీటి సంరక్షణ,వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌చంద్రశేఖర్,ఎంపీడీవోచక్రాలసంతోష్‌కుమార్,వివిధశాఖలమండలస్థాయిఅధికారులు,సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సభలో భాగమై సెల్ ఫోన్ లో నీలమై సమావేశంలో సతులతోనే పతులు





**చింతపల్లి జులై 28(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ జలసిరి పథకం మండల స్థాయి సమావేశం మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి పి గోవిందయ్య అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల సర్పంచులు హాజరయ్యారు.పథకంపై ఉన్నతాధికారులు అవగాహన ప్రసంగాన్ని కొనసాగిస్తుండగా ఆయా క్రమంలో పలు శాఖల అధికారులు పథకం అవగాహన పక్కన పెట్టి తమ చేతిలో ఉన్న సెల్ ఫోన్ లు అదేపనిగా చూస్తూ కాలయాపన చేస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.అదేవిధంగా పలు గ్రామాల మహిళ సర్పంచులతో పాటు వారి భర్తలు(సతులతో పాటు పతులు) కూడా సమావేశంలో అసన్నులు కావడంతో నిబంధనలు అధికారులు ఏ మాత్రం పాటిస్తున్నారో అద్దం పట్టినట్లు కనిపిస్తున్నట్లుగా విమర్శలకు దారితీస్తుందని భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి నిబంధనలకు అనుకూలంగా అధికారులు వ్యవహరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని సాగు ప్రణాళిక రూపొందించుకోవాలి

**-ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటల సాగు చేయాలి**

**-సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 28(ప్రజాజ్యోతి):** ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సూచించారు.మంగళవారం కోదాడ రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఇప్పటికే పలువురు రైతులు పత్తి, కంది,పెసర, బొబ్బర్లు వంటి పంటలను సాగు చేశారని, ఆయా పంటల్లో అంతర పంటలు వేయడం ద్వారా సాగు ఖర్చు తగ్గడంతో పాటు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా సెప్టెంబర్ నెలలో కూడా ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని చెప్పారు.అంతేకాక ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలో కూడా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండే అవకాశాలు కూడా కనిపించడం లేదన్నారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సాగు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.ఆరుతడి పంటలతో పాటు ఉద్యాన పంటలు,కూరగాయల సాగు కూడా లాభదాయకమని పేర్కొన్నారు.ప్రభుత్వం సబ్సిడీపై బిందు సేద్య పరికరాలు అందజేస్తోందని,సజ్జలు,కొర్రలు,సామలు వంటి చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తూ వాటి మార్కెటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో బోర్లు,ఎత్తిపోతల పథకాల పరిధిలో నీటి వినియోగాన్ని సమర్థవంతంగా ఎలా చేసుకోవాలి,తక్కువ నీటితో వ్యవసాయం ఎలా సాగు చేయాలనే అంశాలపై వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు.ఆయిల్ పామ్ సాగు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, ఈ పంటకు పురుగుల బెడద, ఎల్‌నినో ప్రభావం, కోతుల సమస్యలు తక్కువగా ఉంటాయని కలెక్టర్ వివరించారు. “రైతు నేస్తం” ద్వారా అందించే వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు పద్ధతులను తెలుసుకుని అమలు చేస్తే వ్యవసాయం మరింత లాభదాయకంగా మారడంతో పాటు రైతులు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ కుసుమ,ఆర్డీవో సూర్యనారాయణ,తహసీల్దార్ సంతోష్ కిరణ్,ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్,వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తలు,ప్రజాప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో నషా ముక్త యువ కార్యక్రమం

**-యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి..ఏఎస్పీ రమేష్-నషా ముక్త యువ ఫర్ వికసిత భారత్ కార్యక్రమం ప్రారంభం-ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు**




**నల్గొండ టౌన్ జులై 28,(ప్రజా జ్యోతి ):**
నల్లగొండ పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో “నషా ముక్త యువ ఫర్ వికసిత భారత్” కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల నాలుగు ఎన్ఎస్-ఎస్ యూనిట్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.నషా ముక్త భారత్ అంశంపై పాటలు, నృత్యాలు, స్లోగన్ మేకింగ్, పెయింటింగ్, షార్ట్ ఫిలిం, మైమ్, నాటక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు గోలి అమరేందర్ రెడ్డి, ఎంజీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మారం వెంకటరమణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాసరాజు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.




# జూలై 31న సూర్యాపేటలో మెగా జాబ్ మేళా

**ఉద్యోగ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 28(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 31న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి మహమ్మద్ జానీ పాషా తెలిపారు.జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలోని 4వ అంతస్తులో జూలై 31న శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ మేళాలో అపోలో ఫార్మసీ,కియా మోటార్స్ (బెంగళూరు/అనంతపూర్),టీవీఎస్,ముత్తూట్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.ఎస్-ఎస్సీ,ఇంటర్,డిగ్రీ,ఐటీఐ,డిప్లొమా,ఫార్మసీ (బి,డి) తదితర విద్యార్హతలు కలిగిన 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం అందజేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు,ఆధార్ కార్డు,బయోడేటాతో హాజరు కావాలని సూచించారు.మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం లేదా 9989655489 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి మహమ్మద్ జానీ పాషా కోరారు.

# బొట్టుని ఒడిసిపట్టి భవిష్యత్ కాపాడుకుందాం

**- మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి**



నిడమనూరు,జులై 28(ప్రజా జ్యోతి ):మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమంలో ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భవిష్యత్తును కాపాడుకుందామని మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి అన్నారు. మంగళవారం అధికారుల,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో విబ్ రామ్ జి ఇబ్బంది పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి ఇంటి నుండి వచ్చే మురుగు నీటిని భూమిలోకి ఇంకేలా చూడాలని అన్నారు. అదేవిధంగా భూగర్భ జలాలు పెరుగుదలకు దోహదపడాలని తెలిపారు. వర్షపు నిలువ చేసి భూగర్భ జలాల పెరగడంతో బోరు బావులు నీటిమట్టం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఇంచార్జ్ ఎంపీడీవో ఇమామ్, పిఆర్ ఏ ఈ సాయికుమార్, ఏపీఎం శ్రీనివాస్, ఏపీఓ శ్రీనివాస్, మండలంలోని సర్పంచులు బైరెడ్డి వల్లబ్ రెడ్డి , బుర్రి వెంకటేశ్వర్లు, పోకల కృష్ణయ్య ,ఉన్నం వెంకటేశ్వర్లు, కృష్ణ, స్వాతి, మధు, రామలింగయ్య, పాకలింగయ్య శంకర్ గౌడ్, వెంకన్న, సత్యం, నాగయ్య సత్యనారాయణ, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు..

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**కేసు నమోదు**



**నూతనకల్, జూలై 28 (ప్రజా జ్యోతి):**ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామ శివారులో గల వాగు నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న నవీల్ల వెంకటేష్ తాళ్ల సింగారం, పాతులోతు ప్రసాద్ బక్క హేమ్లు తండా కు చెందిన వారి ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# బీఎల్ఓల పనులను తహసీల్దార్లు పర్యవేక్షించాలి

**-జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**-ఓటరు జాబితా ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం**

**-ప్రభుత్వ భూముల రీ-సర్వే వేగవంతం చేయాలి**




**నల్లగొండ జులై 28,(ప్రజా జ్యోతి ):**
ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) చేస్తున్న పనులను తహసీల్దార్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ వీఐపీ ఓటర్లను గుర్తించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను పరిశీలించి రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అనంతరం నియోజకవర్గాల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపొందిస్తామని తెలిపారు. ప్రభుత్వ భూముల రీ-సర్వేను వేగవంతం చేయాలని, లైసెన్స్ పొందిన సర్వేయర్లు ఈ నెల 25లోపు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డీఆర్వో దశరథ్, సర్వే ల్యాండ్ రికార్డుల ఏడి దేవరాజ్, ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం

**మా డిమాండ్లను పరిష్కరించండి: ఉప సర్పంచ్ల ఫోరం**

**డోర్నకల్,జూలై 28 ప్రజా జ్యోతి :**
గ్రామ అభివృద్ధి కోసం తోడ్పడుతున్న ఉప సర్పంచ్ ల సమస్యలను పరిష్కరించాలని ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొయ్యల అనిల్ అన్నారు.మంగళవారం ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు కొయ్యల అనిల్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రం కోర్టు ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ మీదగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ స్నేహ శాబరీష్ కు కలిసి ఉప సర్పంచుల సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేశారు. గ్రామాభివృద్ధి కోసం ఉప సర్పంచ్లు కూడా పాటుపడాలని కలెక్టర్ సూచించినట్లు సంఘం నాయకులు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉప సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు కొయ్యల అనిల్, రాష్ట్ర కార్యదర్శులు బానోత్ కిషోర్ నాయక్, జిలకర సాంబమూర్తి మాట్లాడుతూ...గ్రామపంచాయతీలలో ప్రజాసేవలో భాగస్వాములైన ఉప సర్పంచ్లు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు హక్కులు మరియు అధికారాలు పూర్తిస్థాయిలో లభించడం లేదని వాళ్ళు వాపోయారు. విబి జి రామ్ (ఉపాధి హామీ)కి సంబంధించిన చెక్కులపై ఉప సర్పంచ్ ల సంతకం తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అదిలాబాద్ జిల్లాలో అమలులో ఉన్న విధానాన్ని మహబూబాబాద్ జిల్లాలో కూడా అమలు చేయాలని తెలిపారు. ప్రతి ఉప సర్పంచ్ కి నెలకు గౌరవ వేతనం 5000 మంజూరు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలపై ఉప సర్పంచ్ల పేర్లను కూడా తప్పనిసరిగా చేర్చాలని, గ్రామపంచాయతీ సమావేశాలలో ఆమోదించే ప్రతి తీర్మానాలపై ఉపసర్పంచులకు కూడా సంతకం చేసే అధికారాన్ని కల్పించాలని, మండల స్థాయిలో నిర్వహించే సర్వసభ్య సమావేశాలకు ఉప సర్పంచ్లకు కూడా ఆహ్వానించాలన్నారు. ప్రతి వార్డు సభ్యులకు 3000 గౌరవ వేతనం ప్రభుత్వం కల్పించాలని కోరారు.

# పెన్‌పహాడ్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**-ఎస్ ఐ ఆర్ డిజిటలైజేషన్ గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం**

**-ఎల్‌నినో ప్రభావంతో ఆరుతడి పంటల సాగుపై రైతులకు సూచనలు-జిల్లా అదనపు కలెక్టర్ బి.హరి సింగ్**

**పెన్‌పహాడ్ జూలై 28 (ప్రజాజ్యోతి):**
పెన్‌పహాడ్ తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బి.హరి సింగ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ ఫారాల పరిశీలన అనంతరం జరుగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించి,పనులను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.డేటా నమోదు ప్రక్రియలో ఖచ్చితత్వం పాటించాలని,పనులను వేగవంతం చేయాలనిసూచించారు.అనంతరంతహసీల్దార్,బీఎల్‌వోలు,సూపర్వైజర్లతో నిర్వహించిన సిబ్బంది సమావేశంలో పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు.తదుపరి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎల్‌నినో ప్రభావంపై అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్ పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు సూచించిన నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.నీటి వినియోగాన్ని తగ్గించే ఆరుతడి పంటలైన సజ్జలు,జొన్నలు,కంది,పెసర,మినుములు,కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.వరి వంటి అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా తక్కువ



నీటితో పండే పంటలను ఎంచుకోవాలని,అవసరమైన చోట డ్రిప్,స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను అవలంబించాలని రైతులకు సూచించారు.వ్యవసాయ శాఖ సిఫార్సులనుఅనుసరిస్తూపంటలప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్,ఎంపీడీవో ఎ.జానయ్య,ఆర్ఐ రంజిత్ రెడ్డి,అజీజ్ ఉన్నిసా,మండల అధికారులు,సర్పంచులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

# డోర్‌స్టెప్ ఎఫ్ఐఆర్‌తో ప్రజలకు వేగవంతమైన పోలీసు సేవలు

**-సరిహద్దు ప్రాంతాల్లో కట్టుదిట్టమైన నిఘా-సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**




**మేళ్లచెరువు జూలై 28 (ప్రజా జ్యోతి):**
సూర్యాపేట జిల్లా పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నరసింహ మంగళవారం మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌ను వార్షికంగా తనిఖీ చేశారు.ముందుగా మేళ్లచెరువులోని ప్రసిద్ధ శివాలయాన్ని దర్శించుకున్న ఆయన,ప్రతి ఏడాది జరిగే మహాశివరాత్రి జాతరకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు,దీర్ఘకాలిక కార్యాచరణపై ఆలయ అధికారులతో చర్చించారు.అనంతరం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ నవీన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.సిబ్బంది నిర్వహించిన కవాతు,పోలీసు సామగ్రి ప్రదర్శనను పరిశీలించిన ఆయన, స్టేషన్ నిర్వహణ, రికార్డులు, పెండింగ్ కేసులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవాలని సూచించారు.వాతావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి అడవుల సంరక్షణకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ప్రజలకు వేగవంతమైన పోలీసు సేవలు అందించేందుకు డోర్‌స్టెప్ ఎఫ్ఐఆర్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేసిన బాధితుల వద్దకే పోలీసులు వెళ్లి ఫిర్యాదు స్వీకరించి,వెంటనే విచారణ ప్రారంభించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.మేళ్లచెరువు అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో అక్రమ రవాణా,అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.రాత్రింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతానికి ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులు వస్తుండటంతో వారి వివరాలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడేళ్ల నేరాల నమోదును సమీక్షించిన ఎస్పీ, మహిళలు, చిన్నారులు, వెనుకబడిన వర్గాల భద్రతకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పనిచేయాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా నాణ్యమైన దర్యాప్తు కొనసాగించాలని ఆదేశించారు. ఇటీవల మేళ్లచెరువు పరిధిలో జరిగిన హత్య కేసులో సమర్థవంతమైన దర్యాప్తుతో నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడేలా చేసిన పోలీసు బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,సీఐ రామకృష్ణారెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మగ్దూం అలీ,స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ రాంబాబు,స్టోర్ ఆర్ఎస్ఐ అశోక్, ఎస్పీ సీసీ సందీప్, డీసీఆర్‌బీ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, టెక్నికల్ టీం కానిస్టేబుల్ ఆబేద్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

